


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 11-03-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 158 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీలో ఓటు హక్కు పొందిన గవర్నర్ దంపతులు



విజయవాడ : రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు పొందారు. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో గవర్నర్, ఆయన సతీమణి ఓటు కోసం దరఖాస్తు చేయగా.. నియోజకవర్గ ఎన్నికల విభాగపు ఉప తహశీల్దార్ నాయమణి ఓటరు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ గవర్నర్ దంపతు లకు ఓటరు కార్డును అందచేయనున్నారు.

### జగనన్న విద్యాకానుక

# పిల్లలందరికీ అందాలి

- గోరుముద్ద సక్రమంగా అమలు చేయాలి
- డిజిటల్ తరగతులకు స్మార్ట్ టీవీలు అందజేయాలి
- 'నాడు-నేడుపై దృష్టిని కేంద్రీకరించండి'
- పాఠశాల విద్యపై జగన్ సమావేశం



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్కూల్ ఎడ్యుకేషన్‌పై క్యాంపు కార్యాలయంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు ఇచ్చే వస్తువులు నాణ్యతతో ఉండాలని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచే నాటికి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో నాడు-నేడుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవ సరం ఉందన్నారు. నాడు-నేడు తొలి విడతలో భాగంగా తరువాయి 2లో..

## కాలుష్యం బారినుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- ప్రజలను ఆందోళనకు గురిచేయవద్దు
- ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



అమరావతిః రాష్ట్రాన్ని కాలుష్యం బారినుంచి కాపాడుకోవాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. కాలుష్యం బారిన పడకుండా చూసుకుంటే రాష్ట్రా నికి మేలు చేసినట్టేనని, సము ద్రంలోకి విచ్చలవిడిగా వ్యర్థాలను వదిలేస్తున్నారన్నారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం, భావితరాలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటాయన్నారు. కాలుష్య నివారణ ప్రమాణాలు డిస్ప్లే చేయాలని, కాలుష్యం వల్ల అందులో పనిచేసే తరువాయి 2లో..

## చంద్రబాబుకు మాట్లాడే అర్హత లేదు

### మంత్రి మోపిదేవి

తాడేపల్లిః రాజ్యసభ అభ్యర్థిత్వంలో 50 శాతం బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం అని మంత్రి మోపిదేవి వెంకటరమణ అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బీసీలపై ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని పేర్కొన్నారు. ఒక్క రాజ్యసభే కాదని.. బీసీలను ఓటు బ్యాంక్ రాజకీయాల నుంచి అధికారం వైపు తీసుకెళ్లిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పరిమల్ నత్వాని ఎంపిక రాష్ట్ర అవసరాలు, అభివృద్ధి ద ృష్టిలో పెట్టుకునే నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఒక్కోసారి రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలు కోసం నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. నత్వాని అభ్యర్థిత్వంపై ప్రతిపక్ష నేత చంద్రబాబుకు మాట్లాడే అర్హత లేదని మంత్రి మోపిదేవి మండిపడ్డారు.

## సంక్షోభంలో కమల్‌నాథ్ ప్రభుత్వం

- శరవేగంగా మారుతున్న రాజకీయాలు
- కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియా రాజీనామా
- 20 మంది ఎమ్మెల్యేలూ రాజీనామా

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. సోమవారం తన వర్గం ఎమ్మెల్యేలతో బెంగళూరుకు మకాం మార్చిన కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియా.. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కావడం, ఆ వెంటనే కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం చకచకా జరిగిపోయాయి.

సింధియా రాజీనామా చేసిన వెంటనే.. తన వర్గపు 20మంది ఎమ్మెల్యేలు తమ పదవి రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించారు. వీరిలో ఆరుగురు మంత్రులు కూడా ఉన్నారు. దీంతో కమల్‌నాథ్ ప్రభుత్వం సంక్షోభంలో పడిపోయింది.

# సంక్షేమ పాలనకు మెచ్చే చేరికలు

**రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీలో పలు పార్టీల ముఖ్య నాయకులు .. ఉత్తరాంధ్ర ప్రజలకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు చర్యలు**

**'స్థానిక' సమరంలో వైఎస్సార్ సీపీదే పైచేయి కావాలి .. పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్**



విశాఖపట్నంః ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాసరావు సమక్షంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఆయన కుమార్తె డాక్టర్ దర్శిని, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, కాపు సంఘం నాయకుడు తోట రాజీవ్, టీడీపీ నాయకులు కంచరాన గాయత్రి, గుడ్ల సత్యారెడ్డి, విజయసాయి, వ్యాపారవేత్త చిక్కాల రవి నాయుడు, పి.ఉషశ్రీ, జనసేన సీనియర్ నాయకులు చింతలపూడి వెంకట రామయ్య, పివి సురేష్, కొణతాల సుధ, తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి విజయసాయిరెడ్డి, అవంతి శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీలో చేరిన నాయకులను మీడియాకు పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల ముందు ఈ చేరికలు పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నా యన్నారు. ముఖ్యంగా ఏ పార్టీలోనైనా ఇంత భారీ స్థాయిలో చేరికలు జరగలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రాభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే సత్సంకల్పంతో సీఎం జగన్ మోహన్ తరువాయి 2లో..



## సీఎం ఆజ్ఞను నిబద్ధతతో పూర్తిచేస్తా

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంపీ పరిమల్ నత్వానీ మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిత్వం ఇచ్చినందుకు సీఎం వైఎస్ జగన్‌కు నత్వానీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నత్వానీ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ తనను రాజ్యసభకు నామినేట్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్‌ను కలిసి క ృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క ృషి చేస్తానని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిని కలిసి తరువాయి 2లో..




## జివిఎంసి ఎన్నికల విధులను శ్రద్ధతో, బాధ్యతతో నిర్వహించాలి

- నోడల్ అధికారులదే ముఖ్య పాత్ర
- పక్షపాత బుద్ధితో, నిర్లిప్తతతో వ్యవహరించొద్దని హెచ్చరిక
- జిల్లా కలెక్టర్ వి.వినయచంద్



విశాఖపట్నం: జివిఎంసికి ఈ నెలలో నిర్వహిస్తున్న ఎన్నికలు సక్రమంగా జరుగడానికి నోడల్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలని జిల్లా కలెక్టరు అందరి నోడల్ అధికారులకు సూచించారు. అందరు నోడల్ అధికారులు, జోనల్ కమిషనర్లుతో జివిఎంసి సమావేశమందిరంలో కలెక్టరుగారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరు నోడల్ అధికారులు వారికి కేటాయించిన, ఎన్నికల విధులను శ్రద్ధతో, బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణకు సరిపోయినంతగా పోలింగు మెటీరియల్, ఓటర్ల జాబితాలు తయారు చేసుకోవాలని, రిటర్నింగు అధికారులు లేదా ఇతర ఎన్నికల అధికారులకు అవసరమైన వాహనములు, ఇతర సామాగ్రి తగినంత ఏర్పాటు చేసుకోవాలని, ప్రింటింగ్ కేంద్రములు గుర్తించి, బాలెట్ పేపర్ల ముద్రణను పోలీస్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ప్రింటింగు చేయాలని, పోలింగు సిబ్బంది నియమించుకొని తగు శిక్షణను మూడు విడతలుగా అందించాలని, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లనందు, రిసెప్షన్ కౌంటర్ల నందు తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పోలింగు కేంద్రాలలో ముఖ్యమైన సౌకర్యాలు కల్పించేటట్లు చూడాలని, పోలీసు అధికారుల సహాయంతో తగినంత సెక్యూరిటీ పోలింగు కేంద్రాల వద్ద, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కౌంటర్ల వద్ద ఏర్పాటు అయ్యేటట్లు చూడాలని పోలింగు కేంద్రాలలో వెబ్‌కాస్టింగు చేపట్టాలని ఆదేశించారు.

పోలింగు సమయంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ కేంద్రాలవద్ద, పోలింగు సిబ్బందికి ఆహారం, సౌకర్యం, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. కౌంటింగ్ కేంద్రాలు ప్రక్కనే స్ట్రాంగ్ రూములు ఉండేటట్లు తరువాయి 2లో..

# మున్సిపాలిటీలో అన్ని వార్డులు కైవశం చేసుకోవాలి

## నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం: ఈ నెలలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులోను వైసిపి కైవసం చేసుకునేందుకు అందరూ ఐక్యంగా పని చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం ఉదయం నర్సీపట్నం క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకే కౌన్సిలర్ల అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఏకాభిప్రాయంతో వార్డు కౌన్సిలర్ల పేర్లు సూచిస్తే వారికి సీటు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. సయోధ్య కుదరకపోతే పేర్లు అధిష్టానంకు పంపిస్తామన్నారు. అధిష్టానం నుంచి ఎవరి పేరు వచ్చిన మిగిలిన వర్గాలు ఆ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. అలా కాకుండా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గించామని తెలిపారు. ఈవిషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నర్సీపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి మొత్తం 28 వార్డులకు గాను 20 వార్డులకు పైగా గెలుచుకునే అవకాశం ఉన్నాయని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేసి మున్సిపాలిటీలో వైసిపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు గొలుసు నర్సింహమూర్తి, మాజీ కౌన్సిలర్లు మీసాల బాబులు, తమరాన అప్పలనాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మీ, 28 వార్డులకు చెందిన వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ అభ్యర్థిగా గొర్లి సూరిబాబు



అనకాపల్లి....మండలానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ గొర్లి సూరిబాబు అక్కిరెడ్డిపాలెం ఎంపీటీసీ అభ్యర్థిగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ఆద్వర్యంలో నామినేషన్ దాఖలు చేసారు.

# విశాఖలో భారీ చేరికలు





రాష్ట్ర వైఎస్ఆర్ సీపీలో చేరిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఆయన కుమార్తె డాక్టర్ దర్శిని. చిత్రంలో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, మళ్ల విజయ ప్రసాద్, తదితరులు

వైకాపాలో చేరిన మాజీ మంత్రి చింతలపూడి వెంకటరామయ్యను మర్యాదపూర్వకంగా పార్టీ కండువా కప్పి స్వాగతించారు. విజయసాయిరెడ్డికి కృతజ్ఞతాపూర్వకంగా పుష్పగుచ్ఛాన్నిచ్చి → శుభాకాంక్షలు తెలుపుతున్న చింతలపూడి వెంకటరామయ్య.

# కొత్త పంచాయతీగా రామన్నపాలెం

కోటవురట్ల: పికెపల్లి శివారు గ్రామంగా ఉన్న రామన్నపాలెం కొత్త పంచాయతీగా అవతరించింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్సీ, వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ అద్యక్షుడు డివి.సూర్యనారాయణరాజు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో గతంలో 24 పంచాయతీలు ఉండగా రామన్నపాలెం పికె.పల్లి పంచాయతీలో ఉండేదన్నారు. ఇరు గ్రామాల ప్రజల అబీష్టం మేరకు తీర్మానం ప్రవేశపెట్టి కొత్త పంచాయతీ కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. మంత్రి రామచంద్రారెడ్డి కొత్త పంచాయతీకి ఆమోద ముద్ర వేశారని తెలిపారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. .

# సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు

నాతవరం: మండల మండలానికి చెందిన సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నాతవరం ఎస్టీ మహిళ, పికె.గూడెం బిసి, పెదజగ్గంపేట జనరల్, చినగొలుగొండపేట జనరల్ మహిళ), అనంత పద్మనాభంపురం బిసి, చమ్మచింత ఎస్టీ, చెర్లోపాలెం బిసి మహిళ, గాంధీనగరం జనరల్, గన్నవరం ఎస్సీ, వైబి.పట్నం జనరల్ మహిళ, గొలుగొండపేట జనరల్, గునిపూడి బిసి, డి.యర్రవరం ఎస్సీ మహిళ, కెవి.శరభవరం ఎస్టీ మహిళ, ఎం.బెన్నవరం ఎస్సీ మహిళ, మాధవనగరం ఎస్టీ మహిళ, మల్లభూపాలపట్నం ఎస్సీ మహిళ, లింగంపేట జనరల్, రాజుపేట అగ్రహారం జనరల్, ఎస్‌బిపట్నం జనరల్, సరుగుడు ఎస్టీ, సుందరకోట ఎస్టీ మహిళ, శృంగవరం జనరల్ మహిళ, వలసంపేట జనరల్ మహిళ, వెదురుపల్లి జనరల్ మహిళ, వివి.అగ్రహారం జనరల్, వైడిపేట బిసి మహిళ, వైబి. అగ్రహారం జనరల్ మహిళ, జిల్లేడుపూడి బిసిలకు కేటాయించారు.

# వైసిపిలో చేరిన టీడీపీ నాయకులు



నాతవరం: మండలంలో గల మర్రిపాలెం గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు సాంబమూర్తి, అతని అనుచరులు మంగళవారం ఉదయం నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అదేవిధంగా మర్రిపాలెం గ్రామంలో వైసిపి బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో విజయదుందుభి మ్రోగించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కేంద్ర కమిటీ సభ్యులు అంకంరెడ్డి జమీల్, పప్పల గంగరాజు, మంకు బైరాగి, మంకు అప్పలనాయుడు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



*అనకాపల్లి జీవిఎంసీ కార్పోరేషన్ ఎన్నికలలో 82వ వార్డుకు తాడిరామకృష్ణ భార్య తాడి శాంతి కుమారి స్వతంత్ర్య అభ్యర్ధిగా పోటీ చేయనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి న్యూకోలనీ అష్టలక్ష్మి గుడివద్ద నామినేషన్ వేయుటకు బయలుదేరారు.*





మొదటి పేజీ తరువాయి

## జగనన్న విద్యాకానుక పిల్లలందరికీ అందాలి

15,715 స్కూళ్లలో సంబంధిత పనులు వేగంవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి ఏయే దశల్లో పనులు ఉన్నాయో వివరాలు తయారు చేయాలన్నారు. జూన్ నాటికి పాఠశాలలు ప్రారంభం అవుతాయి కాబట్టి పనులు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గకూడదని, స్కూళ్లలో టాయిలెట్లు కూడా పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. డిజిటల్ బోధనకు ప్రతి పాఠశాలకూ స్మార్ట్ టీవీ అందజేయాలన్నారు. గోరుముద్ద మధ్యాహ్న భోజనంపై రూపొందించిన యాప్ సక్రమంగా పని చేస్తుందా? లేదా? అన్న విషయంపై అధికారులను ఆరా తీశారు. గోరుముద్దకు సంబంధించిన బిల్లులు పెండింగులో ఉండకూడదని తెలిపారు. జగనన్న విద్యా కానుక స్కూళ్లు తెరిచేటప్పటికి పిల్లలకు అందించాలన్నారు. జగనన్న విద్యా కానుకలో ఆరు రకాల వస్తువులు .. మూడు జతల యునిఫామ్స్, నోట్ పుస్తకాలు, షూ, సాక్స్, బెల్టు, బ్యాగు, టెక్స్ట్ బుక్స్.. ఈ కిట్‌లో ఉంటాయి. ఈ సందర్భంగా యునిఫామ్స్, బెల్టు, బ్యాగుల నమూనాలను అధికారులు సీఎంకు చూపించారు. నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారమే పనులు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు. వచ్చే సమీక్షా సమావేశం నాటికి ఈ పనుల్లో ప్రగతి కనిపించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## జివిఎంసి ఎన్నికల విధులను శ్రద్ధతో, బాధ్యతతో నిర్వహించాలి

ప్రణాళిక చేసుకొని అటువంటి సదుపాయాలున్న ప్రభుత్వ భవనాలను ఎంపిక చేయాలని కోరారు. బ్యాలట్ బాక్సులు సేకరించిన తర్వాత వాటిని సర్వీసింగు చేపట్టి, ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కౌంటర్‌లో అందించాలని సూచించారు. అందరు పోలింగు సిబ్బందికి, కౌంటింగు సిబ్బందికి పరిపూర్ణమైన శిక్షణ ఇచ్చేందుకు, సంబంధిత నోడల్ అధికారి శ్రద్ధవహించాలని ఆదేశించారు.

అందరు నోడల్ ఆధికారులు, జోనల్ కమిషనర్లు ఎన్నికల నియమావళిని తెలిపే రిటర్నింగు అధికారులు హ్యాండ్‌బుక్, ప్రిసైడింగు అధికారుల హ్యాండ్ బుక్ మొదలగు రూల్సు పుస్తకాలను తు.చ. తప్పకుండా చదవాలని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు ప్రకారం ఎన్నికల సిబ్బంది పనిచేయాలని, ఎవరైనా పక్షపాత బుద్ధితో, నిర్లిప్తంగా వ్యవహరిస్తే, వారిపై తగు క్రమశిక్షణా చర్యలు ఎన్నికల నియమ నిబంధనలుకు అనుగుణంగా తీసుకుంటామని అందరు నోడల్ అధికారులను, జోనల్ కమిషనర్లను హెచ్చరించారు.

ఈ సమావేశంలో జివిఎంసి కమిషనర్ వి.కోటేశ్వరరావు, జాయింటుకలెక్టర్లు ఎల్.శివశంకర్, ఎమ్.వేణుగోపాలరెడ్డి, జివిఎంసి అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ ఎమ్.శ్రీదేవి, అందరు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ మరియు ప్రధాన కార్యాలయంలో
కంట్రోలు కేంద్రములు ఏర్పాటు

జివిఎంసిలో ప్రస్తుతం ఎన్నికలు జరుగుచున్నందున, ప్రజలు అవసరమ నిమిత్తమై, జివిఎంసి జోనల్ కార్యాలయాల్లోను, ప్రధాన కార్యాలయాల్లోను కంట్రోలు రూములు ఏర్పాటు చేయడమైనది.

కావున ప్రజలు ఈ క్రింది తెలిపిన సంబంధిత జోనల్ కార్యాలయ ఫోన్ నెంబర్లకు గాని, ప్రధాన కార్యాలయపు ఫోన్ నెంబర్లుకు ఫోన్‌చేసి ఎన్నికలుకు సంబంధించిన ఫిర్యాదులు తెలపవచ్చునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

## సంక్షేమ పాలనకు మెచ్చే చేరికలు

రెడ్డి మూడు రాజధానులను మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని టీడీపీ నాయకులు వ్యతిరేకించడం రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించడమేనని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ (పరిపాలనా రాజధాని)కి టీడీపీ అనుకూలమా? ప్రతికూలమా? అని మంత్రి అవంతి శ్రీనివాస్ ప్రశ్నించారు. మూడు రాజధానులు కావాలా.. వద్దా అని చెప్పి ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని మంత్రి అవంతి డిమాండ్ చేశారు. వికేంద్రీకరణతోనే వెనుకబడిన ఉత్తరాంధ్రను అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు మమ్మల్ని అధిక మెజార్టీతో గెలిపిస్తారని తెలిపారు. జగన్ పాలన నచ్చి ఇప్పటికే వైసీపీలోకి భారీగా వలసలు చేరారని చెప్పారు. స్థానిక సమరంలో నాయకులు దిగువ స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ప్రజల వద్దకు వెళ్లి వైఎస్ఆర్ సీపీ విధివిధానాలను రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రానున్న కొద్ది రోజుల్లో ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయమైన భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరుగుతుందనీ, మెట్రో రైలు ప్రాజెక్టును కూడా త్వరితగతిన ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర స్థాయి నాయకులు, పలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***కర్నూలు జిల్లా:*** ఉయ్యాలవాడ మండల కేంద్రంలో టీడీపీ షాక్ తగిలింది. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అధర్వంలో 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వారికి గంగుల ప్రభాకర్ రెడ్డి, బిజేంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**కోవెలకుంట్ల:** మండలం బిజినవేముల మాజీ సర్పంచ్ గడ్డం భక్త ప్రహ్లాదరెడ్డి, గడ్డం శంకర్‌రెడ్డిలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భీంరెడ్డి ప్రతాప్, సుధాకర్‌రెడ్డి, హుస్సేనయ్య పాల్గొన్నారు.

***పశ్చిమగోదావరి:*** ఏలూరు మండలంలో నాలుగు కొల్లేరు గ్రామాలకు చెందిన టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు సమక్షంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఉంగరాల రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. వారికి ప్రసాదరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

***గుంటూరు:*** టీడీపీ నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి యల్లారావు సహా మాజీ కౌన్సిలర్లు, అనుచరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కారణంగా పార్టీలోకి చేరుతున్నామని వారు తెలిపారు.

## కాలుష్యం బారినుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

కార్మికుల ఆరోగ్యానికీ ఇబ్బందులు వస్తాయన్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపైనా ద ృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా ఎల్‌ఐసీ నుంచి బీమా చెల్లింపు నిలిచిపోయాయని, ఎన్నిసార్లు అడిగినా స్పందించడం లేదని కార్మిక శాఖ అధికారులు సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు. ఇక బీమా రూపంలో ఎల్‌ఐసీ బకాయిలు పడ్డ చెల్లింపు కోసం ప్రధాని మోదీకి లేఖ రాస్తామని సీఎం జగన్ తెలిపారు.

## సీఎం ఆజ్ఞను నిబద్ధతతో పూర్తిచేస్తా

రాష్ట్రాభివృద్ధిపై చర్చిస్తానని అన్నారు. కాగా, నత్వానీ బుధవారం ఏపీ నుంచి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అంతకు ముందు నత్వానీ విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ఏ బాధ్యత అప్పగించినా ముందుండి పూర్తిచేస్తానని చెప్పారు. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన నిధులను తీసుకురావడంలో సీఎం జగన్ చెప్పినట్లు పనిచేస్తూ సాధించుకుంటామని తెలిపారు. కాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా నత్వానీతో పాటు ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రి మోపిదేవి వెంకటరమణారావు, పార్టీ నేత ఆళ్ల అయోధ్య రామిరెడ్డిలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.

పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది
సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంత్రి మోపిదేవి వెంకటరమణ, పారిశ్రామికవేత్త ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఎంపిక చేసినందుకు క ృతజ్ఞతలు తెలిపారు. సీఎం ను కలిసిన అనంతరం అయోధ్య రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని మరో సారి నిరూపితం అయిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెప్పారు.

## ఆంగ్ల భాష నైపుణ్యాలతో మెరుగైన అవకాశాలు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంగ్ల భాష నైపుణ్యాలు కలిగి ఉండటం వలన మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆధునీకరించిన లాంగ్వేజ్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టు సాధించడం వలన విద్యార్థులు గ్లోబల్ సిటిజన్స్‌గా మారుతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రపంచాన్ని అనుసంధానించే భాషగా ఆంగ్లభాషను భావిస్తున్నారని, దీనిలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టారన్నారు. ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు మెరుగైన ప్రతిభ చూపే విధంగా అవసరమైన కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, హ్యూమనిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాధిపతి ఆచార్య పాండు రంగా రెడ్డి, ఆచార్య ఏ.ప్రసాద్, ఆచార్య ఏఆర్ఎన్ నాగ హనుమాన్, డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిపిజిఈసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు

ఆంధ్ర విశ్వకళాపరిషత్: రాష్ట్రస్థాయిలో పీజీ ఇంజనీరింగ్, ఎంఫార్మశీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిపీజీఇసెట్ 2020 నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు https://sche.ap.gov.in/pgece వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 2 నుంచి 4వ తేదీ వరకు 13 పరీక్షలు జరుగుతాయన్నారు. ఏప్రియల్ 9వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులను స్వీరిస్తామన్నారు. అపరాధ రుసుములో ఏప్రియల్ 18 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.

## గాజువాక 20వ వార్డుకు రిజర్వేషన్ సీటు కేటాయించాలి

### జివిఎంసి సిటు నేతల డిమాండ్




గాజువాక: మంగళవారం చిన్న గంట్యాడ, వంద అడుగుల రోడ్డు, సి ఐ టి యు ఆఫీస్ నందు జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు, అలాగే జీవీఎంసీ 98 వార్డుల అధ్యక్షుడు అయిన జి. సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ ఈనెల 23వ తేదీన జరగనున్నాయి. ఈ ఎన్నికలలో గాజువాక జోన్ పరిధిలో 20వ వార్డులో ఎస్సీ. ఎస్టీ. వర్గాలకు ఒక్క కార్పొరేట్ సీటు కూడా రిజర్వేషన్ చెయ్యక పోవటం ఆ వర్గంలో ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. గాజువాక జోన్ పరిధిలో కొన్ని వార్డులు ఆ సామాజిక వర్గానికి చెందినవై ఉన్నాయి అని అన్నారు. కార్పొరేటర్‌గా రిజర్వేషన్ చెయ్యక పోవటం వల్ల. ఆ వర్గానికి అన్యాయం చేశారని అన్నారు. ఎన్నికలకు 11, 12, 13. తేదీలలో నామినేషన్లకు ఎన్నికల అధికారి ప్రకటన చేశారు కానీ, మంగళవారం పదో తారీకు ఉదయం పోటీ చేసే అభ్యర్థులు ఆర్ ఓ లను కలిసి వివరాలు అడిగితే మాకే తెలియదని చెప్పటం ఆందోళనకు గురి చేస్తోంది అని అన్నారు. 11 వ తారీకున నామినేషన్ల ఫారంలు ఇస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందని, అభ్యర్థులు అందరూ ఆందోళన చెందుతున్నారు. ఒక్క రోజులో నామినేషన్ ఫారం ఇవ్వటం అదేరోజు నామినేషన్ వేయడం అభ్యర్థులకు కొంత ఇబ్బంది కరంగా ఉందని, ఈ విధానాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తోందన్నారు. జాప్యం జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు ఎం.రాంబాబు, జి. సుబ్బారావు డిమాండ్ చేస్తున్నారు. హడావడిగా ఏదోలా ఎన్నికలు ముగించాలని ఉద్దేశమే దీని ఉద్దేశం అని అన్నారు. ప్రజా సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యంలో భవిష్యత్తులో ఈలాంటి జాప్యం జరగకుండా చూడాలని ప్రభుత్వానికి సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రెస్ మీట్‌లో గొలగాని. అప్పారావు. సత్యనారాయణ. కుమార్. నాగమణి. తదితరులు పాల్గొన్నారు.

## 82 వార్డు వైసీపీ అభ్యర్థిగా మందపాటి "సునీత"



అనకాపల్లి .. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ 82వ వార్డు అభ్యర్థినిగా మందపాటి సునీత అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది. పట్టణ పార్టీ అద్యక్షుడుగా ఆవిర్భావం నుండి వైఎస్ఆర్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న మందపాటి జానకిరామరాజు భార్యగా సునీత పేరు తెరపైకి రావడం ఏకగ్రీవంగా ఆమె అబ్యర్థిత్వం ఖరారుచేయడం జరిగినట్లు తెలుస్తుంది. అజాత శత్రువుగా అన్ని వర్గాలతో స్వచ్ఛంద సంస్థలతో సత్సంభందాలు కలిగిన జానకిరామరాజు భార్యకు టికెట్టు కేటాయిస్తే గెలుపుకాయమనే అంచాకు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిస్తుంది. గడచిన ఎన్నికలలో పార్టీ విజయానికి ఆయన చేసిన సేవలు అన్నివర్గాలతో సత్సంభందాలు మూలంగా సునీత అభ్యర్థిత్వాని ఖరారు చేయడం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బవుసా 11, 12 తేదీలలో ఆమె నామినేషన్ల దాఖలు చేసే అవకాశం ఉంది. విద్యావంతురాలైన సునీత అభ్యర్థిత్వం పట్ల పార్టీలో సర్వత్ర హర్షం వ్యక్తమవుతుంది. ఏది ఏమైనా జానకిరామరాజు పార్టీకి సేవలను గుర్తించి కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం ఆయన భార్య సునీతకు కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## ఎంపీటీసీ అభ్యర్థిగా నారపిన్ని నామినేషన్



అనకాపల్లి : మండలానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నారపిన్ని చంద్రశేఖర్ గొలగాం ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. పార్టీలు పక్కన పెడితే రాజకీయంగా చంద్రశేఖర్ కుటుంబం ఉన్నతమైన నేపద్యం కలిగి ఉంది. అతని తండ్రి నారపిన్ని నూకరాజు అనకాపల్లి రాజకీయాల్లో కీలకమైన వ్యక్తిగా మెలిగారు. ఎంతో మంది రాజకీయ ప్రముఖులకు అక్కడ పరిసర ప్రాంతాలకు సంబందించి ప్రజలతో తలలో నాలుకలా ఉండేవారు ఆయనకు నలుగురు కుమారులుకాగా చంద్రశేఖర్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నారు. జయఅపజయాలు పక్కన పెడితే శేఖర్ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడుతూ నిరంతరం ప్రజలకోసం కష్టపడుతూ అన్ని విదాల తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. అనకాపల్లి మండలంలో భూకబ్జాలపై పోరాడే నాయకుడిగా వీరికి జనాలలో మంచి పేరుంది. అయితే శేఖర్ ఎన్నికలలో దిగుతారా అన్నది నిన్నా మొన్నటివరకు ఊహాగానాలైన నేడు అది నిజం కావడంతో మండల వ్యాప్తంగా హర్షచిరేఖలు వ్యక్తమవుతున్నాయి. సొంత గ్రామంలో ఆయన గెలుపు నూరు శాతం అనే అంచనాలు తెలుస్తున్నాయి. శేఖర్ నామినేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ హాజరయ్యారు.

## రసవత్తరంగా 98 వ వార్డు రాజకీయం

### వైసీపీ అభ్యర్థిగా కర్రి సత్తిబాబు ఇంచుమించు ఖరారు, ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా తెలుగు తమ్ముళ్లు



సింహాచలం: 98 వ వార్డు సంఖ్యలో చివరిదైన అలనాటి నుండి సింహాచలం రాజకీయం ఎప్పుడూ రసవత్తరం సింహాచలం కు శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి ఎంత ప్రసిద్ధో పూర్వం నుండి రాజకీయాలకు అంతే ప్రసిద్ధి సింహాచలం అందుకు ఉదాహరణలు అలనాటి ద్రోణంరాజు సత్యనారాయణ గుడివాడ గురునాథ రావు మొదలగు అనేక నాయకులు సింహాచలం వేదిక గా రాజకీయాలు నడిపారు అది ఇప్పటికీ కొనసాగింపుగా 98 వా వార్డు లో రాజకీయం రసవత్తరంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచుమించుగా కర్రి సత్తిబాబు అభ్యర్థిగా కరారు కాగా టీడీపీ నుండి గత కార్పొరేషన్ ఎలక్షన్స్ నుండి పార్టీకి సేవలందిస్తూ ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న టీడీపీ వార్డు అధ్యక్షుడు పీ వీ నరసింహం కు టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ఆశీస్సులతో టీడీపీ పెద్దల ఆశీర్వాదం ఉన్నట్టు వినికిడి మరో ఆశవహునిగా టీడీపీ నగర టి డీ పీ అధికార ప్రతినిధి మాజీ వార్డు అధ్యక్షుడు సతివాడ శంకర్ రావు కొందరి పెద్దల అండదండలతో కచ్చితంగా సీట్ సాధిస్తానని దీమాతో ఉన్నారు. మరో వైపు టీడీపీ లో మరో వర్గం తమకు పార్టీలో సముచిత స్థానం కల్పించట్లేదు అంటూ

అలక పూనారు పనిలో పనిగా పార్టీ మారిన ఆశ్చర్య పోవక్కర్లేదంటువినికిడి ప్రధాన ప్రత్యర్థులు పార్టీలు ఇలా ఉండగా వకవైపు నుండి జనసేన బీజేపీ దోస్తీ తో కొద్దిగా కష్టపడితే విజయం సాధించవచ్చు అనే ధీమాలో ఆ పార్టీ ఆశావహులు ఉండగా సింహాచలం భుసమశ్య పై పోరాడుతున్న కమ్యూనిస్ట్ పార్టీ కూడా రేసులో ఉన్నట్టు తెలుస్తుంది.

## మాలతాంబలో ఘనంగా జాతీయ వారోత్సవాలు




మధురవాడ : ఎన్ ఐ ఎఫ్ ఎస్ 49వ జాతీయ వారోత్సవాలు, వేడుకలు పీఎం పాలెం మాలతాంబ పాఠశాలలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలను ఘనంగా స్థానిక పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భద్రతా అవగాహన సదస్సులు పలు చోట్ల నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాస రచనా, స్కిట్స్ మొదలైన నైపుణ్య పోటీలతో పాటు క్రికెట్, వాలీబాల్ , చెస్ వంటి క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ బాలకృష్ణ, జే . వి . రత్నం, ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రోడ్ భద్రతా, రోడ్ ప్రమాదలను నివారించడానికి తీసుకోవాల్సిన ట్రాఫిక్ నిబంధనలను గురించి వివరించారు. అదేవిధంగా జే . వి . రత్నం పచ్చని మొక్కలు నాటుతూ భూమిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతని వివరించారు.

అనంతరం పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆధినేత సునీల్ మహంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే వర్ధంతి

భీమునిపట్నం: స్థానిక ఆదర్శ హిందీ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ల సూర్య రామకృష్ణారావు అధ్యక్షతన శ్రీమతి సావిత్రి బాయి పూలే 123 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదర్శ హిందీ కి మండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు సావిత్రి బాయి పూలే ఫోటోకి పూల మాలలు వేసి నివాలర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితాన్ని ఆమె పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మసలుకోవాలని అన్నారు.

## బ్యాలెట్ బాక్సులను పరిశీలించిన కలెక్టర్



శ్రీకాకుళం, : స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను జిల్లా కలెక్టర్ జె.నివాస్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కేరళ రాష్ట్రం నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో భద్రపరచిన పోలింగ్ బ్యాలెట్ బాక్సులను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతీ బ్యాలెట్ బాక్సును పరిశీలించాలని, పోలింగ్ సమయంలో ఎటువంటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఎన్నికల సిబ్బంది సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ ఎన్నికల సామాగ్రి గదిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి పలు సూచనలు చేసారు. ఎన్నికల సామాగ్రిని పంచాయతీల వారీగా సిద్ధం చేసి మండలాలకు అప్పగించాల్సి ఉందన్నారు. జిల్లాలోని 1180 పంచాయతీల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు తదితర వివరాలను సిద్ధం చేయాలన్నారు. అలాగే పోలింగ్ బూత్ కు సంబంధించిన ఎన్నికల సామాగ్రి అంతా ఒకే చోట నిక్షిప్తమై ఉండాలని, వీటికి సంబంధించి కూడా సంబంధిత ఎన్నికల నిర్వహణ అధికారులకు ముందుగా సూచించాలని చెప్పారు. ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## విప్రో ఉద్యోగ నియామకాల్లో 'ఆదిత్య' ప్రతిభ



విశాఖపట్నం: ఫిబ్రవరి 15, 16, 17వ తేదీలలో విప్రో ఐటి కంపెనీ వారు జరిపిన ఉద్యోగ నియామకాలలో స్థానిక గోపాలపట్నం ఆదిత్య కళాశాల విద్యార్థులు 116 మంది నియమితుల య్యారు. విప్రో హెచ్. ఆర్.లు లవణం అబ్దుల్లా మరియు వాసుదేవ్ అబ్దుల్లా వీరిని ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులకు రూ . 2,10,000/-లు వార్షిక వేతనంతో పాటూ, ఇంటిగ్రేటెడ్ ఎమ్.టెక్ కోర్సును కూడా చదివిస్తారు. ఎంపిక అయిన విద్యార్థులు బెంగుళూరు, పూణె మరియు హైదరాబాద్ ప్రాంతాలలో జూన్ నెలలో ఉద్యోగాలలోకి ప్రవేశిస్తారు. ఎంపిక అయిన విద్యార్థుల విజయానికి అధ్యాపకులు డి.వి.వి. ఫణికుమార్, షాహిద్ ఆలీ, బి. సతీష్, టి. సింహాచలం, జి. మాధురి, ఎస్. జయలక్ష్మి, మరియు కె. శోభాఏంజెల్, విద్యార్థులపై సంవత్సరం ప్రారంభం నుండి ప్రత్యేక శ్రద్ధ కనపరచి, ఉత్తమ తర్ఫీదును అందిస్తూ, మంచి ఫలితాలను సాధించగలిగారు.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, ఎస్. కృష్ణ దీపక్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.ఇ.వి.యల్ నాయుడు మరియు ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీమోహన్ రావు, ఉమెన్స్ కేంపస్ ప్రిన్సిపాల్ ఎన్. హెచ్. సతీష్ కుమార్, నియమితులైన విద్యార్థులందరినీ అభినందించారు.

## కన్నూరు వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా శ్రీనువాస్ నామినేషన్



పరవాడ : పరవాడ మండ లము కన్నూరు గ్రామ పంచా యితీ కిచెందిన గోల్లవెల్లి శ్రీనువాస్ రావు మంగళ వారము కన్నూరు వైసిపి ఎంపిటిసి అభ్యర్థిగా మండల పరిషత్ కార్యా లయంలో గల రిటర్నింగ్ అదికారి వి.మేషక్‌కి నామి నేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీను వాసురావు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు, చీపురుపల్లి వైసిపి కన్వీనర్ బురదరాజు తది తరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంక్షేమ పథకాలతో పునరుజ్జీవం

సంక్షేమపథకాలు సమాజానికే కాదు, పరిశ్రమలతో పాటు మొత్తం ఆర్థికవ్యవస్థకే పునరుజ్జీవాన్ని ఇస్తాయనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. చరిత్రలో ఇందుకు బలమైన దృష్టాంతాలు కూడా ఉన్నాయి. సమాజం చితికిపోయి ఉన్నప్పుడు సంక్షేమ పథకాల ద్వారానే కోలుకుంటుందనేది అమెరికాతోపాటు ఆధునిక యూరప్ చరిత్రను గమనిస్తే అర్థమవుతుంది. ప్రపంచ యుద్ధాల ద్వారా చితికిపోయిన సమాజాన్ని వారు మళ్ళా పునర్నిర్మించుకోగలిగింది సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల నిర్మాణాల ద్వారానే. అమెరికాలో మహా మాంద్యం ఆవరించిన నేపథ్యంలో సంక్షేమ పథకాల ద్వారానే అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ దేశాన్ని గట్టెక్కించగలిగాడు. దేశవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి కమ్ముకుపోయి ఉన్నప్పటికీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నిశ్చలంగా నడుపుతున్న తీరుకు రాష్ట్ర బడ్జెట్ అద్దం పడుతున్నది. గడ్డు పరిస్థితుల్లోనూ 1,82,914 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఆశ్చర్యకరం. గత బడ్జెట్‌తో పోలిస్తే దాదాపు ముప్పైఆరు వేల కోట్లు ఇవి ఎక్కువ! ఆర్థికంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, పేదలకు అం దిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా కోత వేయకపోగా మరింత విస్తరించడం, ప్రాధాన్య రంగాలను విస్మరించకపోవడం విశేషం. దీర్ఘకాలిక లబ్ధి కోసం వనరులను కల్పించే క్యాపిటల్ వ్యయానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. ఇందుకోసం దాదాపు 22 వేల కోట్లను కేటాయించడమే కాకుండా, మరిన్ని నిధులను ఇతరమార్గాలలో సమీకరిస్తున్నది. వ్యవసాయంతో పాటు పారిశ్రామికరంగం, గ్రామీణ ప్రగతితోపాటు నగరాల అభివ ృద్ధి- ఈ విధంగా వివిధ రంగాల మధ్య సమతుల్యతను పాటించింది. భాగ్యనగరిని విశ్వనగరంగా మార్చేందుకు పదివేల కోట్ల భారీ నిధులను కేటాయించడం అబ్బురపరిచే విషయం. గతంలో నగరాభివ ృద్ధి అంటే ఆశ్రితవ ర్గ స్థిరాస్తి వ్యాపారమనే విమర్శ ఉండేది. ఇందుకు భిన్నంగా తెలంగాణ ప్రభుత్వం మొదటినుంచీ మౌలికవసతుల కల్పనతో పాటు జనజీవనాన్ని ఉల్లాసభరితంగా మార్చడానికి ప్రాధాన్యమిస్తున్నది. తాజా కేటాయింపులతో మౌలికవసతులను సమకూర్చడమే కాకుండా మూసీ ప్రక్షాళనతో పాటు నదీ పరీవాహక ప్రాంతమంతా సుందర ఉద్యానవనంగా మారబోతున్నది. భాగ్యనగరాన్ని ప్రపంచపటం మీద మెరిసే తెలంగాణ మణిమకుటంగా మార్చాలనే పట్టుదల ఈ కేటాయింపులో కనిపిస్తున్నది. ఆర్థికపరిస్థితి దిగజారిన నేపథ్యంలో అటు సం క్షేమ పథకాలను, ఇటు అభివ ృద్ధి కార్యక్రమాల ను అమలుచేయడం ఎట్లా సాధ్యమనే సందేహం కలగడం సహజం. నిజానికి ఇదొక పెద్ద సవాలు. కానీ పాలకులకు మొదట ఉండాల్సింది సత్సంక ల్పం. ఆ తర్వాత కావలసింది ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన స ృజనాత్మకత. వనరులను సేకరించడం, తగిన రీతుల్లో వెచ్చించడంలోనే పరిపాలనాదక్షత ఇమిడి ఉం టుంది. ఈ చిత్తశుద్ధి, చతురత పాలకులకు లోపించినప్పుడు సమాజంలో సంక్షోభాలు వస్తా యి. ఆర్థికమాంద్యంలోకి దిగజారుతామనే భయం దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న తరుణం లో ప్రభుత్వం బడ్జెట్‌ను కుదించకుండా మరింత పెంచి సంక్షేమానికి పెద్దపీట వేసింది. ప్రజల కొనుగోలుశక్తిని పెంచడం ద్వారానే ఆర్థికాభివ ృద్ధి సాధిస్తామన్న సూత్రాన్ని అమలుచేస్తున్నది. రాష్ట్ర బడ్జెట్‌లో నలభై వేల కోట్లు సంక్షేమానికే వెచ్చించే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఆసరా, కళ్యాణలక్ష్మి వంటి పథకాల లబ్ధిదారుల సంఖ్య పెరుగుతున్నది. రైతుబంధు పథకానికి కూడా కేటాయింపును పెంచింది. కాళేశ్వరం ప్రాజెక్టు పొడుగునా మత్స్య, పర్యాటకాదిరంగాల అభివ ృద్ధి పథకాలు అమలవుతున్నాయి. పారిశ్రామికరంగంలో చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివ ృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ కనబరచడం కూడా ప్రశంసనీయం. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం పారిశ్రామిక పోత్సాహక నిధులను 21.55 కోట్ల నుంచి భారీగా 1,132 కోట్లకు పెంచింది. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వకూడదనే రీతిలో కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఆశ్చర్యకరంగా ఉన్నది.

సంక్షేమపథకాలు సమాజానికే కాదు, పరిశ్రమలతో పాటు మొత్తం ఆర్థికవ్యవస్థకే పునరుజ్జీవాన్ని ఇస్తాయనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. చరిత్రలో ఇందుకు బలమైన దృష్టాంతాలు కూడా ఉన్నాయి. సమాజం చితికిపోయి ఉన్నప్పుడు సంక్షేమ పథకాల ద్వారానే కోలుకుంటుందనేది అమెరికాతోపాటు ఆధునిక యూరప్ చరిత్రను గమనిస్తే అర్థమవుతుంది. ప్రపంచయుద్ధాల ద్వారా చితికిపోయిన సమాజాన్ని వారు మళ్ళా పునర్నిర్మించుకోగలిగింది సంక్షేమపథకాలు, మౌలిక వసతుల నిర్మాణాల ద్వారానే. అమెరికాలో మహా మాంద్యం ఆవరించిన నేపథ్యంలో సంక్షేమ పథకాల ద్వారానే అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ దేశాన్ని గట్టెక్కించగలిగాడు.

# సతీష్‌రెడ్డి మాటలకు బాబు సిగ్గుతెచ్చుకోవాలి



విజయవాడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని తెలిసే చంద్రబాబు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పారదర్శకంగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 14 ఏళ్లు సీఎంగా ఉన్నప్పటికీ చిత్తూరు జిల్లాలో బాబు మెజారిటీ సీట్లు గెలవలేకపోయారు. సతీష్‌రెడ్డి , డొక్కా మాణిక్యవరప్రసాద్, రెహమాన్ టీడీపీకి ఎందుకు రాజీనామా చేశారో చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజీనామా చేసిన సతీష్ రెడ్డి మాట్లాడిన మాటలకు చంద్రబాబు సిగ్గు తెచ్చుకోవాలి. వైఎస్సార్‌సీపీ అక్రమంగా.. దౌర్జన్యంగా ఎన్నికలు నిర్వహిస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు. వంత పలికే మీడియా, పత్రికలను అడ్డుపెట్టుకుని చంద్రబాబు పార్టీని కాపాడుకోవాలని చూస్తున్నారు. వలంటీర్లను ప్రచారానికి వాడుకుంటున్నామని పచ్చ పత్రికల్లో తప్పుడు కథనాలు రాయిస్తున్నారు. వలంటీర్లు వాళ్ల పని వాళ్లు చేస్తున్నారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇళ్ల పట్టాలు ఇతత్రా 60 రకాల పనులు చేస్తున్నారు. ఉక్రోషంతోనే చంద్రబాబు నేను నిన్నటి దాడిలో పాల్గొన్నానని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నాపై పరుష పదజాలం వాడిన చంద్రబాబు తీరును అతని విజ్ఞతకే వదిలేస్తున్నాను. బాబు మాటలతో ఇలాంటి నాయకుడా సీఎంగా మనల్ని పాలించింది అని రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారుఅని మంత్రి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# కాకినాడలో జనసేనకు ఝలక్



కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. అన్ని విపక్ష పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వెల్లువలా వైఎస్సార్‌సీపీలోకి వస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ, జనసేన పార్టీ నాయకులు మంగళవారం వైఎస్సార్‌సీలో చేరారు.

కాకినాడ రూరల్ ఎంపీపీ పుల్ల సుధ చందు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు ముద్దన సూర్యప్రకాష్, జనసేన గ్రామకమిటీ అధ్యక్షులు పుల్ల రాము, తెలుగు యువత అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ శీలం చిన్న, మాజీ సర్పంచ్ బొండాడ విజయతో పాటుగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాకినాడ రూరల్ తమ్మవరం టీడీపీ నేతలు కాదా వల్లభరాముడు, కాదా శ్రీనివాస్, సిద్ధి నండిబాబు, పోలవరం రెడ్డి, 50 మంది కార్యకర్తలు.. నేమాం గ్రామ జనసేన, టీడీపీ నేతలు వనమాడి నాగేశ్వరరావు, రేవు వీరబాబు, దెయ్యాల ఏసుబాబు, కొప్పిశెట్టి వెంకటరమణ తదితరులు, 150 మంది కార్యకర్తలు మంత్రి కన్నబాబు సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు.

పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట టీడీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్లు రెడ్నం దొరబాబు, కోడెల అర్జునరావు, పెండ్యం అబ్బు, తుతిక కామేశ్వరరావ, నమ్మి శ్రీనివాసు, జనసేన నుంచి కృష్ణ వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నేత దవులూరి సుబ్బారావు పార్టీ కండువా కప్పి వీరిని సాదరంగా ఆహ్వానించారు. కాగా, విశాఖలో జనసేన పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఇరాన్ నుంచి క్షేమంగా భారత్ చేరుకున్న యాత్రికులు



న్యూఢిల్లీ : కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఇరాన్ దేశంలో చిక్కుకుపోయిన 58 మంది భారతీయులను మంగళవారం ఉదయం భారతవాయుసేన ప్రత్యేక విమానంలో హిండన్ వాయుసేన కేంద్రానికి తీసుకువచ్చారు. భారత వాయుసేనకు చెందిన సి-17 విమానంలో ఇరాన్ దేశ రాజధాని నగరమైన టెహరాన్‌లోని విమానాశ్రయం నుంచి 58 మంది భారతీయులను హిండోన్ వాయుసేన కేంద్రానికి తీసుకువచ్చినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ చెప్పారు. ఇరాన్ దేశంలో కరోనా వైరస్ ప్రబలుతున్నందున టెహరాన్ లోని భారత రాయబార కార్యాలయం అధికారులు, ఇరాన్ అధికారుల సహకారంతో 58 మంది భారతీయులను వాయుసేన విమానంలో తీసుకువచ్చారు. వాయుసేన విమానంలో ప్రత్యేకంగా నలుగురు వైద్యులను కూడా పంపించారు. ఇరాన్ దేశంలో 7161 మందికి కరోనా వైరస్ సోకడంతోపాటు 237 మంది మరణించడంతో ఆ దేశంలో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చారు.ఇరాన్ దేశంలోని క్వామ్ నగరంలో మరో 40 మంది భారత పౌరులుండటంతో వారికి వైద్యసహాయం చేసేందుకు న్యూఢిల్లీ నుంచి వైద్యుల బృందాన్ని పంపించారు. భారతీయుల్లో కేవలం ఒకరికి మాత్రమే కరోనా వైరస్ పాజిటివ్ అని వచ్చిన వారిని ప్రత్యేక వైద్యకేంద్రాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని ఇరాన్ వైద్యఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. కరోనా వైరస్ లక్షణాలు లేని వారిని మాత్రమే భారత దేశానికి వాయుసేన విమానంలో పంపించామని ఇరాన్ వైద్యాధికారులు చెప్పారు.

## సమర్పణం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన

శ్రీ స్వామి అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి విదియ రా.7.17; హస్త రా.10.49; ఉ.వ.8.17ల 9.46; తె.వ.6.16ల

బుధవారం 11-03-2020

**మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

**మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

**మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# స్వామి కన్నా నామమే మిన్న

## సంకీర్తన



అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధించడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుపయోగమయ్యాయి. ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణ్భావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడిపోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసిపోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితోపాటు మీరుకూడా శ్రీరామనామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదరహాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయినదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యావన్మందికీ అర్థమైంది.

అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేటతెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచిం చాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపారాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. ప్రహ్లాదుడు చెప్పినట్టుగా తింటున్నా, తాగుతున్నా, నిద్రిస్తున్నా, నడుస్తున్నా సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

## వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహి ంచారు.దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోఛ్ఛా రణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు పురోహితులు చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ,ముత్య. వెంకట్రావు, కొంపెల్ల. మూర్తి,కూచిభట్ల.ప్రసాద్ మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్ దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

## శ్రద్ధతో ఎన్నికల శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలి

కాకినాడ : నిబంధనల ప్రకారం మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికలఅధికారులు శ్రద్ధతో శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలక్టర్ కార్యాలయం విధాన గౌతమీ సమావేశ మందిరంలో మున్సిపల్అధికారులు, సహాయాధికారుల శిక్షణా కార్యక్రమానికి కలక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సమయం తక్కువగా ఉండడం వలన ఎన్నికలనిర్వహణలో పాల్గొనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.శిక్షణా కార్యక్రమంలోఎన్నికల నిర్వహణ పై వివిధ అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని,అదేవిధంగాఏమైనా సందేహాలు ఉంటే నివృతి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, నగర కార్పొరేషన్ అదనపు కమిషనర్సిహెచ్.నాగ నరసింహారావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జి.నాగబాబు,జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఆర్.ఓలు, నోడల్ అధికారులతో సమీక్షించిన కలెక్టర్

శ్రీకాకుళం: పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆర్.ఓలు, మండల నోడల్ అధికారులు, ఎం.పి.డి.ఓలకు సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలు, మండల నోడల్ అధికారులు, యం.పి.డి.ఓలకు పూర్తిస్థాయిలో స్పష్టత ఉండాలన్నారు. ఎన్నికల్లో ప్రత్యేక అధికారులు, యం.పి.డి.ఓలు, రూటు అధికారులు, జోనల్ అధికారులుగా విభజన చేసి నియమించడం జరిగిందని చెప్పారు. ఆర్.ఓలకు సంబంధించి స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 అధికారులుగా ఉంటారన్నారు. స్టేజ్ 1 ఆర్.ఓలు నామినేషన్లు స్వీకరణ దగ్గర నుండి ప్రక్రియ ముగిసే వరకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆర్.ఓలు ముందుగా పోలింగ్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయో పరిశీలించి, పోలింగ్ కేంద్రాల్లో కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. మార్చి 12 నాటికి ఎటువంటి పెండింగు ఉండరాదన్నారు. ఎన్నికల నిర్వహణపై 13,14 తేదీల్లో మాస్టర్ ట్రైనీలతో శిక్షణ ఉంటుందని, శిక్షణ పొందినవారు పి.ఓలు, ఏ.పి.ఓలకు 17న శిక్షణ ఇస్తారని కలెక్టర్ స్పష్టం చేసారు. 18న స్టేజ్ -2 ఆర్.ఓలకు అదే మాస్టర్ ట్రైనీలతో శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. స్టేజ్ 2 ఆర్.ఓల శిక్షణకు సంబంధించి 18లోగా ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందన్నారు. 1180 పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నందున పకడ్బందీగా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. శిక్షణలో పోలింగ్ ప్రారంభం నుండి ముగిసే వరకు నిర్వహించే మొత్తం ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఎవరికైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా పంచాయతీ అధికారి వి.వి.రవికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం.చెంచయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలను పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాం : సాగునీటి సమస్య తలెత్తిన ప్రాంతాల్లోని కాలువలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం పరిశీ లించారు. దరియాలతిప్ప, కనకాలపేట కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎపి ఇరిగేషన్ సిబ్బందితో చర్చిం చారు. తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. మంగళవారం సాయం త్రం నుంచి నీటి సరఫరా మెరుగు పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గిడ్ల చంద్రరావు, రైతాంగం పాల్గొన్నారు.

## ఏడుగురు సిపిఎం జెడ్పిటిసి సభ్యుల నామినేషన్ - సిపిఎం



విశాఖపట్నం : జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్పిటిసి) ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరపున ఏడుగురు అభ్యర్థులు , వివిధ మండలాల్లో 35 ఎంపిటిసి స్థానాలకు మంగళవారం తమ నామినేషన్లను దాఖలుచేశారు. వామపక్ష పార్టీలతో సర్దుబాటు చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జిల్లాలో సిపిఎం పోటీచేస్తున్నది.

ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై జోక్యం చేసుకొని ప్రజాపోరాటాలు సిపిఎం నిర్వహించింది. గిరిజన, దళిత, మైనార్టీ, మహిళల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలను నిర్వహించింది. గిరిజన, మైదాన ప్రాంతంలో అనేక పోరా టాలు నిర్వహించింది. ఈ పోరాటాలను మరింత పదును పెట్టాల్సి వుంది. అందులో భాగంగా స్థానిక సంస్థల్లో సిపిఎం తమ అభ్యర్థులను ఎన్నిక బరిలో నిలిపింది. రైతాంగం, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలందరూ సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాం.

**మంగళవారం నామినేషన్ దాఖలు చేసిన సిపిఎం జెడ్పిటిసి అభ్యర్థులు**

**అభ్యర్థి పేరు (జెడ్పిటిసి స్థానం)**

1.పొద్దు సుమిత్ర అరకులోయ, 2.దీసరి గంగరాజు అనంతగిరి 3.బోనంగి చిన్నయ్యపడాల్ చింతపల్లి 4.బొండా సన్నిబాబు, పెదబయలు 5.సలిమితి శాంతి, జికెవీధి, 6.రవ్వ నర్సింగరావు, భీమిలి, 7.రొంగలి రాము,అచ్యుతాపురం.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాంపు ముగింపు కార్యక్రమం



భీమునిపట్నం: భీమిలి మండల దాకమర్రి గ్రామం లో ఉన్న రఘు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో దాకమర్రి గ్రామం లో బుధవారం క్యాంపు ముగింపు కార్యక్రమంకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కామేశ్వర రావు హాజరై మాట్లాడుతూ ఇటువంటి ఎన్ ఎస్ ఎస్ క్యాంపులు వల్ల గ్రామాల్లో లో గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ వారం రోజులలో గ్రామస్తులకు పరిశుభ్రత స్వచ్ఛభారత్ నీటిని సద్వినియోగం చేయడం దోమల నివారణ నీటి గుంటల ప్రాముఖ్యత మరియు ఎన్నో విషయములు అవగాహన , హెల్త్ క్యాంపులు మొక్కలు పంపిణి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి ఎస్ వి రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లు ఎన్నిక నామినేషన్లు

పెద్దాపురం : పురపాలక సంఘమునకు మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లు ఎన్నిక కొరకు ది. 11.03.2020 వ తేది నుండి 13.03.2020 వ తేదీ వరకు ఉదయం గం.11:00 ల నుండి మధ్యాహ్నం గం.03:00 ల వరకు నామినేషన్లు మునిసిపల్ ఆఫీసు ఆవరణ లో గల బచ్చు గురుమూర్తి మునిసిపల్ ఆడిటోరియం నందు...

ఈ దిగువ తెలియచేసిన విధముగా నియమించబడిన ఎన్నికల అధికారులచే స్వీకరించబడునని తెలియచేయడమైనది. ఎన్నికల కమిషన్ వారి ఆదేశముల మేరకు క్యాండిడేట్ లేదా ఎన్నికల ఏజంటు తో కలిపి మొత్తము ముగ్గిరిని మాత్రమే అనుమతించబడునని తెలియచేయడమైనది.

అదే విధముగా సదరు భవనము నకు 100 మీటర్ల దూరము లో వాహనములు నిలిపివేసి ముగ్గురిని మాత్రమే లోపలికి అనుమతింపబడునని తెలియచేయడమైనది. నామినేషన్లు స్క్రూటినీ ది. 14.03.2020 వ తేదీన మునిసిపల్ కార్యాలయము నందు ఉదయము గం.11:00 లనుండి జరుపబడును. మరియు నామినేషన్లు ఉపసంహరణ ది.16.03.2020 వ తేదీ మధ్యాహ్నం గం.03:00ల వరకు స్వీకరించబడును. ది.23.03.2020 వ తేదీన పోలింగు ఉదయము 07:00 ల నుండి సాయంత్రము 05:00 ల వరకు జరుపబడును.

లూథరన్ హైస్కూల్ లో పాత భవనము మొదటి అంతస్తు లో గల ప్రేయర్ హాలు నందు ది.27.03.2020 వ తేదీన ఉదయము గం.08:00ల నుండి కౌంటింగ్ జరుపబడునని తెలియ చేయడమైనది.

1. వి.వెంకటరమణ, అసిస్టెంట్ ఇంజనీరు,ఆర్అండ్బి శాఖ, 2. కె.ఎల్.నారాయణమ్మ, డి.ఇ.ఇ., వైఆర్సి డివిజన్ 3. పి.వీరబాబు, అసిస్టెంట్ ఇంజనీరు, వై.ఐ.శాఖ 4. ఎం.వి.ఎ.సోమ యాజులు, అ. రిజిస్ట్రారు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ 5. బి.ఎస్.శివ కుమార్, అ. రిజిస్ట్రారు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ 6. కె.ద్వారకాదేవి, ఎంఎఓ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ 7. ఎం.వినోద్ బాబు, డి.ఇ.ఇ., వైఆర్సి.డివిజన్, కెఎస్ఎస్ రఘుపతి, అ. లేబర్ ఆఫీసరు

1, 2, 3 వార్డులు 4, 5, 6 వార్డులు 7, 8, 9, 10 వార్డులు 11, 12, 13 వార్డులు 14, 15, 16, 17 వార్డులు 18, 19, 20, 21 వార్డులు 22, 23, 24, 25 వార్డులు 26, 27, 28, 29 వార్డులు.

## కరోనా వైరస్పై విద్యార్థుల అవగాహన ర్యాలీ



విశాఖసిటీ : ఎమ్విపి కాలని సెక్టర్ 5లో వున్న సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హైస్కూల్ విద్యార్థులు 10వ తారీఖు ఉదయం 10 గంటలకు స్కూలు దగ్గరనుండి విద్యార్థులు కరోనా వైరస్పై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించడానికి ఎమ్ఎల్ఏ వెలపూడి రామకృష్ణబాబు ప్రారంభించి అక్కడ నుండి విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులు ఎమ్విపి కాలనీ రైతుబజారు వరకు విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. రైతుబజారుకు వచ్చినవారికి కరోనా వైరస్ ఏవిధంగా వ్యాపిస్తుందని, తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయానంద్, దావా భుతియ, సుమ, జగదీష్ మరియు పీటర్ సర్, డేవిడ్, మరియు ఆనంద్ పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

**600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం - ఒక ముద్దాయి అరెస్టు - ఒక కేసు నమోదు మరియు పాత కేసుల్లో ముద్దాయిలైన 7గురు అరెస్ట్**





పెద్దాపురం : ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పెద్దాపురం రంగంపేట మండలం లలో దాడులు నిర్వహించడమైనది. పెద్దాపురం మండలం మర్లావ గ్రామపరిధిలో పాత కేసులలో నమోదై తప్పించు కున్న 7 గురు ముద్దాయి లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడమైనది.

మరియు రంగం పేట మండలం మర్రిపూడి గ్రామంలో పీతా స్వామి అను వ్యక్తిని 20 లీటర్ల సారాయి తో సారాయి కాపునకు నిల్వ ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటతో పట్టుకుని .అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడమైపది పెద్దాపురం ఎంఆర్కె.దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులలో విజయకుమార్ , కె. తాతా రెడ్డి, రమణారావు, ఆదినారాయణ మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

## నేడు అచ్యుతాపురం వైసిపి జడ్పీటీసీగా లాలం నామినేషన్



అచ్యుతాపురం : నేడు అచ్యుతాపురం మండల వైసిపి జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) తెలిపారు. మంగళ వారం విజయభాను విలేఖరితో లాలం మాట్లాడుతూ యల మంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) ఆదేశాలు మేరకు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాన్నారు.

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.1132/2019**

**Between :**
Indian Overseas Bank, Dwaraka Nagar Branch, Visakhapatnam, Rep. by its Chief Manager ...Plaintiff
**And**
Gutam Palson @ Gootam Paulson …Defendant

**SUMMONS**

**To,**
**The Defendant :**
**Gutam Palson @ Gootam Paulson,** S/o. Rama Rao, aged about 29 years, R/at Flat No.1, Ground Floor, Harsha Residency, Opp Sea Pearls, near Ramalayam, Venkateswara Nagar, Visakhapatnam-01 or working as Asst Engineer, Electrical Department, Emp. No. E 052014 Visakhapatnam Port Trust, Sea Horse Junction, Town Kotha Road, Visakhapatnam.

Please take notice that the above plaintiff has filed the suit against you for recovery of an amount of **Rs.1,03,544/-** and with subsequent interest and other reliefs. The above suit stands posted to **24-03-2020** for your appearance either in person or through a Pleader on the above said date i.e., **24-03-2020** in the said Court at **10:30 A.M** to answer the claim, failing which the matter will be disposed as per law.

(By Order of the Hon'ble Court)

**K.M.GUPTA**
**K.VAMSI KRISHNA**
Advocates
Visakhapatnam.

## ఎన్ఎస్ఎస్ శిబిరానికి ఎంపిక

భీమునిపట్నం : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులయిన బి. అప్పలరాజు, ఎం.స్వర్ణకళ లు ఎన్ ఎస్ ఎస్ శిబిరంకు ఎంపిక అయ్యారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం తరపున ఎం.స్వర్ణ కళని జార్ఖండ్ రాష్ట్రానికి, ఆలాగే బి.అప్పల రాజుని సూరం పాలెం ఎన్ ఎస్ ఎస్ శిబిరాలకు ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ టి గ్లోరీ దయా కుమారి తెలియజేశారు.

ఎన్ఎస్ఎస్ శిబి రాలకు ఎంపికైన విద్యా ర్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నాగ లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వెన్నలపాలెం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా పైలా



పరవాడ : పరవాడ మండలము వెన్నలపాలెం టిడిపి ఎంపిటిసి అభ్యర్థిగా పైల వరలక్ష్మి మంగళవారము మండల పరిషత్ కార్యలయంలో గల ఎన్నికల రిటర్నింగ్ అదికారికి నామినేషన్ దాఖలు చేసారు. ఈకార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి బండారు అప్పల నాయుడు, వెన్నలపాలెం మాజీ సర్పంచ్ బండారు మాదవీలత,మాజీ పైలరధాల సన్యాశిరావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడక -2 ఎంపీటీసి అభ్యర్థిగా వాసుపల్లి నామినేషన్



అచ్యుతాపురం : స్థానిక సంస్థలు ఎన్నికలలో బాగంగా మండలంలో మత్స్యకార గ్రామమైన పూడి మడక -2 ఎంపీటీసి అభ్యర్థిగా వైసిపి నాయకులు వాసుపల్లి శ్రీనువాసురావు సతీమణి వాసుపల్లి పద్మ ఎంపీడీఓ కార్యలయంలో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వాసుపల్లి శ్రీనువాసురావు మాట్లాడుతూ తాము పార్టీకి చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు తన సతీమణి వాసుపల్లి పద్మను ఎంపీటీసి అభ్యర్థిగా ఎంపిక చేయడంతో నాయకులు, అభిమానులతో కలిసి నామినేషన్ వేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు చేపల వెంకట రమణ, చోడిపల్లి అప్పారావు, పోలవరపు పారు నాయుడు, మేరుగు అప్పలనాయుడు, గంగిరి రవి, గంగిరి రాజు,సూరాడ ధనరాజు, మేరుగు చిన్న, ఉమ్మిడి గంగయ్య, వాసుపల్లి కిశోర్, రేవడి సత్యం, వాసుపల్లి అప్పలరాజు తో పాటు అభిమానులు పాల్గొన్నారు.

# జీవిఎంసీ మూడవ వార్డు వైసీపీ అభ్యర్థిగా మేడ భారతి



భీమునిపట్నం: జీవీఎంసీ ఎన్నికల సందర్భంగా భీమిలిలో రాజకీయాలు వేడెక్కాయి భీమిలి మున్సిపాలిటీని జీసీఎంసీ లో కలిపిన తరువాత మొదటి సారి జరుగుతున్న ఎన్నికలు కావడంతో భీమిలి మూడవ వార్డ్ కి వైస్సార్సీపీ అభ్యర్థి గా మేడ భారతిని పోటీ లోకి దింపుతున్నారు రిజర్వేషన్ల కారణంగా మూడో వార్డ్ బీసీ మహిళ కు కేటాయించడంతో ఈమె పాలిటెక్నిక్ డిప్లొమా మరియు బి ఏ., బి ఎడ్ చేశారు. ఈమె భర్త మైలపల్లి షణ్ముఖరావు భీమిలి లో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు. భీమిలి ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అటు పార్టీ లో ఇటు ప్రజలలో చాలా మంచి పేరు సంపాదించుకున్నారు. భీమిలిలో జరిగే అన్ని సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన చురుగ్గా పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా ప్రజలలో ఉండే నాయకుడు. అయితే...

ఈయన సతీమణి మైలపల్లి భారతి విద్యావంతురాలు కావడం, అందరికీ అందు బాటులో ఉండే కుటుంబం కావడంతో పాటు అధికార పార్టీ అభ్యర్థి గా రంగంలోకి దిగడం ఆమెకు కలిసొచ్చే అంశాలుగా స్థానికులు భావిస్తున్నారు.

# కరోనా సోకకుండా హోమియో మందులు పంపిణీ



హోమియో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ సోకకుండా ముందు జాగ్రత్తగా నర్సీపట్నం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ మందిరం వద్ద మంగళవారం ప్రజలకి ఉచిత హోమియోపతి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఎ.శ్రీదేవి మాట్లాడుతూ కరోన వైరస్ సోకకుండా సుమారు 400 మందికి ఉచితంగా హోమియోపతి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ముఖ్యంగా ఈ వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అదేవిధంగా హోమియో పతి పిల్స్ ఉదయాన్నే పరగడుపున రోజుకి 5 పిల్స్ చొప్పున మూడు రోజులు వేసుకోవాలని, పిల్స్ వేసుకున్న రోజున మద్యం, మాంసము తీసుకోరాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ ఆర్.శ్రీదేవి హోమియో వైద్యులు శ్రీనివాసు, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు అంత జోనల్ క్రికెట్ పోటీలు విజేతగా రఘు ఇంజనీరింగ్ కాలేజ్




భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి గ్రామంలో రఘు ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఎన్.టి.యు అంత జోనల్ క్రికెట్ పోటీలు రెండు రోజులు జరిగాయి

ఫైనల్ పోటీల్లో గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్ పై రఘు ఇంజనీరింగ్ కాలేజ్ గెలు పొందింది.

విజేతలకు రఘు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కామేశ్వరరావు ట్రోఫీ ని అందజేశారు.

# యానాంలో తాగునీటి సమస్యపై ఆందోళన

- ప్రజాపనుల శాఖ నిర్లక్ష్యం పై సర్వత్రా విమర్శలు
- ఒక పూటే కుళాయిల ద్వారా తాగునీరు
- ప్రజల ఇబ్బందులు, కాలువలను పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించిన మంత్రి మల్లాడి



యానాం: యానాం నియోజకవర్గ పరిధిలో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులును ఎదుర్కొంటున్నారు. సుమారు 60వేల జనాభా ఉన్న నియోజకవర్గ ప్రజల ఆవస రాలకు తగ్గట్టుగా ప్రజా పనుల శాఖ అధికారులు ముందుస్తుగా ప్రణాళికా బద్ధంగా కాలువలను నింపక పోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం సైతం దాదాపు అన్ని ప్రాంతా ల్లోను ఒకపూట మాత్రమే తాగునీటికి కుళాయిల ద్వారా వదులుతున్నారని ఇది ఎంతవరకు సరిపోతుందని పలువురు ప్రశ్నించారు. మూడు పూటలా నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఆంటికాయలంక కాలువ వద్ద ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తోడుతుండటంతో పాటు పిల్లలక వద్ద ఏర్పాటుచేసిన ఫ్రెంచి కెనాల్ ద్వారా సైతం నీటిని తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే సాగునీటి ఎద్దడితో పలు చోట్ల పంటపొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మళ్లీ తాగునీటి ఎ సమస్య సైతం తలెత్తడంతో పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా 55 ఎకరాల మంచినీటినిల్వకాలువలోను, మెటకూరు, దరియాలతీపు, నల్లచెరువు తదితర ప్రాంతాల కాలువలో నీటిమట్టాలు తగ్గుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిడబ్ల్యుడి అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# భీమిలిలో నామినేషన్ల స్వీకరణ



భీమునిపట్నం : భీమిలీ నియోజకవర్గములో మండల ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభం కాగా మొదటి రోజు భీమిలీ మండలంలో కేవలం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలయ్యింది. చిప్పాడ స్థానానికి (మహిళ జనరల్) టీడీపీ అభ్యర్థిగా చుక్క రమణమ్మ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వీరికి తోడుగా...

మాజీ జెడ్పిటిసి సభ్యుడు సరగడ అప్పారావు, సర్పంచి గుడివాడ సూరమ్మ, అప్పన్న తదితరులు వెంటవచ్చారు.

కాగా రెండవ రోజు మంగళవారం మధ్యాహ్నం సమయానికి మజ్జి శ్రీనివాసరావు, మజ్జిపేట ఎంపీ.టిసి గా వైఎస్సార్ సి.పి పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువుల సుబ్రహ్మణ్యం, ఎంపిడివో వెంకట రమణ నామినేషన్ పత్రం అందజేశారు.

# ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై సురేష్

కోటవురట్ల : ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని కోటవురట్ల ఎస్సై సురేష్ హెచ్చరించారు. రాజకీయ పార్టీల నాయకులకు చెందిన ఫ్లెక్సీలు జెండాలు వాల్‌పోస్టర్లను తొలగించినట్లు తెలిపారు. కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద తనిఖీలు చేపట్టారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

గత ఎన్నికల్లో అల్లర్లు గొడవలు చేసిన 500 మందిని బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో గొడవలు అల్లర్లు జరిగితే వారిని బాధ్యులుగా చేస్తామన్నారు. వాహనాల తనిఖీ కోసం లింగాపురం జంక్షన్ వద్ద చెక్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. అలాగే మొబైల్ పార్టీ మండలంలో తిరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు తగిన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వివిధ రాజకీయ పార్టీలతో సహా ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చీడికాడ గ్రామంలో పర్యటించిన సిఐ వెంకటరమణ



చీడికాడ గ్రామంలో పర్యటిస్తున్న సిఐ వెంకటరమణ

గొలుగొండ : మండలంలో లింగందొరపాలెం పంచాయుతీ శివారు చీడికాడ గ్రామంలో ఎన్నికల విధుల్లో భాగంగా కొయ్యూరు సిఐ వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా మూడు రోజుల నుంచి తాగునీరు అందలేదని ప్రజలు సిఐ దృష్టికి తీసుకు వచ్చారు. ఎఎల్‌పురం గ్రామం నుంచి గ్రామానికి సరఫరా అవుతున్న వాటర్ పైప్‌లైన్ పగిలి పోవడంతో గ్రామంలో తాగునీరు అందలేదని వారు వాపోయారు. ప్రజల నుంచి సమస్యలు విని వెంటనే స్పందించిన అయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే పైపు నిర్మాణ పనులు చేపడతామని అధికారులు చెప్పడంతో ప్రజలు పోలీస్ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి సత్యదేవుని సన్నిధిలో

# 'మహా వైకుంఠ నారాయణ యాగం'



అన్నవరం : తూ.గో జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో లోక కల్యాణం, భక్తజనసంరక్షణార్ధం నేటి నుండి వారం రోజుల పాటు "మహావైకుంఠనారాయణ యాగం" నిర్వహించనున్నారు. ఇప్పటికే యజ్ఞవాటికలు, హెూమ గుండాలతో పాటు వివిధ వ ృక్ష జాతుల ధాతువులు సంసిద్ధం చేసి భక్తుల సౌకర్యార్ధం తాటాకు చలువ పందిళ్లు నిర్మించారు.నేడు(మంగళవారం) ఉదయం 9 గంటలకు విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా ఆహుతుల నడుమ యాగం ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.సకల దేవతల అనుగ్రహంగా చతుర్వేదాలలో మంత్రాలతో నారాయణ ప్రీత్యర్థం హెూమం నిర్వహిస్తారు.నేడు అనగా 11 వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగు ఈ చతుర్వేద సంహిత "మహావైకుంఠ నారాయణ యాగం"లో భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని తరించవలసినదిగా దేవస్థానం ఈవో వేంద్ర.త్రినాథరావు కోరారు.

# విద్యార్థులకు వైద్య శిబిరం



భీమునిపట్నం: భీమిలి మండలం చిప్పాడ గ్రామ పంచాయతీలో ఉన్న దివీస్ యాజమాన్యం అన్నవరం ఎర్రయ్య పాలెం, పైలపేట, కంచేరు పాలెం, కొసనివానిపాలెం, గ్రామాలలో ఉన్న పాఠశాల విద్యార్థులకు సుమారు రెండు వందల మంది విద్యార్థులకు వైద్య శిభిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిబ్బంది సురేష్ కుమార్, పి శేఖర్ డాక్టర్ మల్లికార్జున్ రావు, స్కూల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో జనసేన పోటీ : పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల



కాకినాడ : రాష్ట్రంలో జరుగనున్న స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు బీజేపీ తో కలిసి పోటీచేస్తారని పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్థానిక హెలికాన్స్ టైమ్స్‌లో విలేకరులతో మాట్లాడారు. జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. బీజేపీ,జనసేన కలిసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల కారణంగా పదోతరగతి పరీక్షలు వాయిదా వేయడం బాధాకరమని అన్నారు. అధికార పక్షం ప్రజ లను ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపిం చారు. నిజాయితీగా ఎన్నికలకు రావాలని, ప్రకటనల్లో నిజాయితీ ఉంటే సరిపోదని అన్నారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. కులధ్రువీకరణ పత్రాల జారీ, ఇతర నిబంధనలు అమలులో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ, జనసేన జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈనెల12 న విజయవాడలో జరిగే సమావేశంలో మేనిఫెస్టో, అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన రూట్ మాప్ సిద్ధం చేస్తామని తెలిపారు. 2024లో జనసేన బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పితాని బాలక్రిష్ణ, ముత్తా శశిధర్, బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్, పంతం నానాజి, మాకినిడి శేషుకుమారి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్ ప్రక్రియకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ మురళీధర్ రెడ్డి



కాకినాడ : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్ ప్రక్రియ గడువులోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత శాఖలఅధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ వద్ద జరుగు తున్న గ్రామ పంచాయతీ ఎన్నిక లకు అవసరమైన బ్యాలెట్ పత్రాలపై నెంబరింగ్‌ప్రక్రియకను జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ,జేసి-2 జి.రాజకుమారి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 71 లక్షల 55 వేలబ్యాలెట్ పత్రాలు అవసరం కాగా,ఇప్పటి వరకు 55 లక్షల బ్యాలెట్ పత్రాలకు నెంబరింగ్ ప్రక్రియపూర్తయిందన్నారు.కలక్టర్ వెంబడి జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, వికాస పీడీ.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా రామకృష్ణ



కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా మంత్రి కురసాల కన్నబాబు ముఖ్యఅనుచరుడు, నురుకుర్తి రామకృష్ణ ( కిట్టు ) నామినేషన్ దాఖలు చేశారు.మంత్రి కన్నబాబు ఆశీస్సులతో కిట్టు మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి, జెడ్పీ సీఈవో ఎం.జ్యోతికి నామ పత్రాలు అందించారు. రమణయ్య పేట మంత్రి క్యాంపు కార్యా లయం నుండి పెద్ద ఎత్తునకార్యకర్తలు వెంటరాగా నామి నేషన్ దాఖలు చేశారు.

కార్యక్రమంలో మంత్రి తండ్రి కురసాల సత్య నారాయణ, బెజవాడ సత్య నారాయణ, గగారిన్, గీసాల శ్రీను,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో సినర్జియా - 2020 సదస్సు




కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రతిఏటా నిర్వహించే గణాంకశాస్త్ర సినర్జియా-2020 సదస్సును ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బి.ఎస్సీ స్టాటిస్టిక్స్ చదువుతున్న విద్యార్థులు నిర్వహించిన గణాంకశాస్త్ర సినర్జియా-2020 సదస్సు జరిగింది. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో స్టాటస్టిక్స్ విభాగానికి ప్రత్యేక స్థానం ఉందని, ఆదిత్య డిగ్రీ కళాశాలలలో ఈ కోర్సును మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఉద్యోగాల సాధనలో స్టాటస్టిక్స్ విద్యార్థులు ముందుండాలని, స్టాటస్టికల్ ఆఫీసర్స్‌గా తయారు కావాలని,స్టాటిస్టికల్ డేటా ఎనాలసిస్ చాలా అవసరమని, పరిశోధన, ఆర్థిక, గణిత శాస్త్రా లలో స్టాటిస్టిక్స్‌కి ప్రత్యేక ప్రాధా న్యత ఉందని అన్నారు. డేటా సైన్సెస్, డేటాఎనలైటిక్స్‌కు ప్రస్తుత రోజులలో చాలా ప్రాధా న్యత సంతరించుకుందని, ఈ సదస్సు విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. స్టాటస్టిక్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని, ప్రతి సైన్స్ విభాగంలోను స్టాటస్టిక్స్‌కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. విద్యార్థులు స్టాటస్టిక్స్ లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసి పరిశోధనా రంగంలో కృషి చేయాలని అన్నారు. తదుపరి ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు చేతులమీదుగా బహుమతులు అంద జేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన స్టాటస్టిక్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషా రెడ్డి , సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, ఇన్‌చార్జ్ ఎన్.మూర్తి, స్టాటస్టిక్స్ శాఖాధిపతి ఎమ్.సింహాద్రి, అధ్యాపకులు బి.సురేష్ కుమార్, సాయి నవ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ తెదేపాకు రాజీనామా... వైఎస్సార్‌సీపీలో చేరిక



కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ ఎంపిపి అధ్యక్షురాలు,పుల్ల సుధా చందు, ఆమె భర్త, తెదేపా నాయకులు చందు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసీపీ పార్టీలో చేరారు. ఈమేరకు మంగళవారం నర్పవరంలోని స్వగృహంలో ఆయన పాత్రికేయు లతో మాట్లాడుతూ స్థానిక నాయకత్వం తీరుతో కలతచెంది రాజీనామా చేస్తు న్నట్లు తెలిపారు. అలాగే కార్యకర్తలు సూచన మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. తనతోపాటుగా మాజీ ఎంపీటీసీలు శీలం నాగేశ్వరరావు, కట్టా గోపాల్,పలువురు నాయకులు, సుమారు 400 కార్యకర్తలు పార్టీ మారుతున్నామని వెల్లడించారు.అనంతరం మంత్రి కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు.

# యువతకు వ్యక్తిత్వం పెంపొందించేందుకే ఎన్ఎస్ఎస్




కాకినాడ రూరల్ : స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా యువతకు వ్యక్తిత్వం పెంపొందించేదుకే జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్) ముఖ్య ఉద్దేశమని ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ క్యాంపస్ ప్రత్యేక అధికారి ప్రొ.ఎన్.ప్రశాంతి పేర్కొన్నారు. కాకినాడ ఎస్.ఎస్.ఎస్.యూనిట్ -1 ప్రోగ్రాం అధికారి డా,,ఎల్.మధు కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ కొత్తూరు మండల పరిషత్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని ముఖ్య అతిధిగా ప్రొ.ఎస్.ప్రశాంతి శ్రీ, ప్రత్యేక అతిధిగా మాణికి రెడ్డి హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ మానికి రెడ్డి సత్య నారాయణలు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొ.ప్రశాంతి శ్రీ మాట్లాడుతూ స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం ,స్వభావాన్ని పెంపొందించే ప్రాధమిక లక్ష్యంతో 1969లో జాతీయ సేవా పథకం(ఎస్ఎస్ఎస్) ప్రవేశపెట్టబడిందని, ప్రారంభంలో దీనిని 37 విశ్వవిద్యాలయాలలో 40,000 మంది వాలంటీర్లు పాల్గొన్నారన్నారు.ఏదేమైనా, సమయం గడిచే కొద్దీ మరియు పాస్ ఇండియస్ ప్రోగ్రామ్‌గా, ఎస్ఎస్ఎస్ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సంఖ్య ఏటా పెరుగుతుందన్నారు. 391 విశ్వవిద్యాలయాలు +2 కౌన్సిల్స్, 16,278 కళాశాలలు, సాంకేతిక సంస్థలు,12,483 సీనియర్ సెకండరీ పాఠశాలల్లో 39,695 ఎస్ఎస్ఎస్ యూనిట్లలో ప్రస్తుతం 36.5లక్షలకు పైగా వాలంటీర్లు చేరాన్నారు.4.78 కోట్లకు పైగా విద్యార్థులు ఎస్ఎస్ఎస్ ద్వారా లబ్ధిపొందారన్నారు.అనంతరం మానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఎస్ఎస్ఎస్ వాలంటీర్ సం॥నికి కనీసం 120 గంటల సేవను 2ఏళ్ళపాటు,అంటే మొత్తం 240 గం॥లు పని చేయాలనీ ,ఈ పని ఎస్ఎస్ఎస్ యూనిట్‌చే స్వీకరించబడిన గ్రామాలు,మురికివాడలలు, పాఠశాల,కళాశాల ప్రాంగణాల్లో చేయాల్సి ఉంటుందన్నారు. సాధారణంగా అధ్యాయనగంటలు లేదా వారాంతాలు సెలవుల్లో ప్రతి ఎస్ఎస్ఎస్ యూనిట్ స్థానిక దత్తత తీసుకున్న గ్రామాలలో లేదా పట్టణ మురికివాడలలో 7 రోజుల వ్యవధిలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించాలని, ప్రతి వాలంటీర్ 2 సం॥ల వ్యవధిలో ఒకసారి ప్రత్యేక శిబిరంలో పాల్గొనా లన్నారు. ఈ విధంగా, ఒక యూనిట్‌లోని ఎస్ఎస్ఎస్ వాలం టీర్లలో 50 శాతం మంది ప్రత్యేక శిబిరంలో పాల్గొనా లన్నారు. ప్రారంభ కార్యక్రమం తరువాత ప్రత్యేక అతిధి ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిన మండల పరిషత్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

భోజన విరామం అనంతరం పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పరిసరాలను శుభ్రం చేసారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డా.లంకెల మధు కుమార్, మండల పరిషత్ స్కూల్ హెచ్ ఎం పద్మజ 50మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# భార్య చేతుల మీదుగా భర్తకు సత్కారం



కాకినాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో జరిగిన భారత మహిళా శిరోమణి అవార్డులు, మరియు 'త్రి' వాణి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం ఎంపీ చింతా అనురాధ పాల్గొన్నారు. ఈ సభలో ఎంపీ అనురాధకు భారత మహిళా శిరోమణి పురస్కార అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన విశిష్ట సేవలు అందించిన పలువురు వ్యక్తులను ఎంపీ చేతుల మీదుగా సన్మాన సత్కార్యాలు అందజేసారు.విశిష్ట సేవా పురస్కారాలు అందుకున్నవారిలో ఎంపీ చింతా అనురాధ భర్త విశాఖపట్నం ఇన్‌కంటాక్స్ అధికారి టిఎస్ఎన్ మూర్తి ఉండడం విశేషం.

## మహావైకుంఠనారాయణ యాగంనిర్వహణకు వ్రత పురోహితుల సంఘం రూ.10,00,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ స్వామి వారి దేవస్థానం నందు 11.03.2020 నుండి అనగా నేటి నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నిర్వహించుటకు గాను దేవస్థానం నందు పనిచేయుచున్న వ్రత పురోహితులు సంఘం వారు రూ.10,00,000/- విరాళమును కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు కు అందజేశారు.ఈ సందర్భంగా వ్రత పురోహిత సంఘం సభ్యులను త్రినాధరావు అభినందించారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 36 రోజులకు రూ.1.60 కోట్లు

అన్నవరం.......తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు.గడచిన 36 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,60,85,540/-(ఒక కోటి,అరవై లక్షల,ఎనభై ఐదు వేల,ఐదు వందల నలభై రూపాయలు)రాగా బంగారం 116 గ్రాములు,వెండి 605 గ్రాములు,యుయస్ఏ కరెన్సీ 290 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బేసియా 1700,కెనడా 35 డాలర్లు,బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ 10 పౌండ్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్ 1 రియల్ మరియు ఇతర విదేశీ ద్రవ్యముతో పాటు రద్దయిన పాత కరెన్సీ రూ. 25,500/- లభ్యమయ్యాయి.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు,శ్రీహరి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం గెలుచుకుంటాం

పశ్చిమ గోదావరి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వందకు వంద శాతం స్థానాలు గెలుచుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఉంగుటూరు ఎమ్మెల్యే ఉప్పల వాసుబాబు అన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ వాలంటీర్ల ద్వారా గడప వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వెయ్యి రూపాయలు దాటిన చికిత్సకు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంటరీ జిల్లా స్థానిక ఎన్నికల పరిశీలకులు పాతపాటి సర్రాజు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీఎం జగన్ ప్రజాసంకల్పయాత్ర చేసి చరిత్ర సృష్టించారన్నారు. చెప్పిన మాట చేస్తారని ఆయన నిరూపించారని కొనియాడారు.

ప్రజలకు హామీ ఇచ్చిన నవరత్నాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొని యాడారు.



## నేషనల్ ఓపెన్ కరాటేలో 'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం: నగరంలోని మారికివలస విద్యాలయ స్కూల్ విద్యార్థులు నేషనల్ ఓపెన్ కరాటేలో విశేష ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ లో నిర్వహించిన 6వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2020లో తమ విద్యార్థులు వివిధ అంశాల్లో 13 స్వర్ణ, 5 రజత, 6 కాంస్య బహుమతులను గెలుపొందినట్లు స్కూల్ కరస్పాండెంట్ జి.శివానంద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్-12 కేటగిరీలో కాటాస్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ని తమ విద్యార్థిని పుష్పలత గెలుచుకుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఇందుకు దోహదపడిన కరాటే మాస్టర్, ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐల్లో అవినీతికి తావివ్వరాదు

### కార్మిక శాఖపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: కార్మికుల సంక్షేమం, వారికి అందుతున్న వైద్య సౌకర్యాలపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్మికశాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆస్పత్రుల్లో అవినీతిపై కూడా సమావేశంలో ప్రస్తావించారు. ఈ క్రమంలో మందులు కొనాల్సిన డబ్బులతో కాస్మొటిక్స్ కూడా కొన్నారని అధికారులు సీఎం జగన్‌కు వెల్లడించారు. కాగా ఈఎస్ఐ ఆస్పత్రుల్లో అవినీతి ఉండకూడదని, వ్యవస్థల్లో ఉన్న అవినీతిని ఏరిపారేయాలి ఆయన అధికారులకు సూచించారు.

## విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన దిశగా పనిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల పరిధిలోని సదర్మ సదన్ హాస్టల్‌లో ఆధునీకరించిన వసతులను ఆయన ప్రారంభిం చారు. సుమారు రూ 50 లక్ష్యలు వ్యయంతో ఫ్లోరింగ్, అదనపు శౌచాలయం, భవన మరమ్మతులను నిర్వహించారు. వీటిని మంగళ వారం ఉదయం నుంచి అందుబాటులోనికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామన్నారు. వారికి అవసరమైన పూర్తిస్థాయి సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ పూర్తి సమ యాన్ని విద్య, జ్ఞాన సముపార్జనకు వెచ్చించాలని సూచించారు. నాడు, నేడులో భాగంగా విశ్వవిద్యా లయం హాస్టల్స్‌ను మరింత ఆధునీకరించడం జరుగుతుం దన్నారు. సమస్యల రహితంగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. హాస్టల్ నిర్వహణలో మార్పులు చేస్తూ నాణ్యతను పెంచే ప్రయత్నం నిరంతరం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, ఆర్ట్స్, కామర్స్ కళాశాల హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ పేటేటి ప్రేమానందం, వెకటేశ్వర్లు, రమణ మూర్తి, ఎస్.హరనాథ్, ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య జాలాది రవి, ఆచార్య జి.యోహాన్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్‌లను చీఫ్ వార్డెన్ ప్రేమానందం సత్కరించారు.



## భగవంతుని ఆరాధనకు ఆంజనేయుడే స్ఫూర్తి

పశ్చిమ గోదావరి: భగవంతుని ఎలా ఆరాధించాలో ఆంజనేయుడిని చూసి నేర్చుకోవాలన్నారు విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి. అమితమైన భక్తిని ప్రదర్శించడం ద్వారా రామభక్త హనుమన్ పేరును సార్ధకం చేసుకున్న ఘనత ఆంజనేయుడికే చెల్లిందన్నారు. దైవ భక్తిని చాటడంలో అంతా ఆంజనేయుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలో హిందూ ధర్మప్రచార యాత్ర సాగిస్తున్న స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి జంగారెడ్డి గూడెంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విశాఖ శారదాపీఠం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం అధికారులు స్వామీజీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనుగ్రహ భాషణం చేస్తూ ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో విశేష ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో మద్ది ఆంజనేయ స్వామి ఆలయం ఒకటన్నారు. అంతకు ముందు కామవరపుకోటలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని స్వామిజీ సందర్శించారు.

42 అడుగుల గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా కామవరపుకోట గ్రామం పేరుప్రఖ్యాతులు గడించిందన్నారు. దీనికి కృషి చేసిన హయగ్రీవ లలితా పీఠం నిర్వాహకులు సుదర్శనం దుర్గబాబును స్వామి స్వాత్మానందేంద్ర అభినందించారు.





ద్వారకా తిరుమల దేవస్థానం నిర్వహణలోని గోశాలను సందర్శించి గోమాతకు ఆహారమందిస్తున్న స్వామి స్వాత్మానందేంద్ర

## బాబూ.. ఇక తేల్చుకోవాల్సింది నువ్వే'

### వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో తీసుకొచ్చిన ఎన్నికల సంస్కరణలను దేశమంతా గమనిస్తోందని ఆయన అన్నారు. అయితే, దీనిపై చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకుంటారో తేల్చుకోవాలంటూ విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు. 'సీఎం జగన్ గారు అత్యంత సాహసంతో తీసుకొచ్చిన ఎన్నికల సంస్కరణలను దేశమంతా ఆసక్తిగా గమనిస్తోంది. ప్రలోభాలను తిరస్కరించి అసాధారణ పరిణతిని ప్రదర్శించేందుకు రాష్ట్ర ప్రజానీకం తహతహలాడుతోంది. కమాన్ చంద్రబాబూ.. స్వాగతిస్తావో, పలాయనం చిత్తగిస్తావో తేల్చుకోవాల్సింది నువ్వే' అంటూ ట్వీట్ చేశారు.

వారిపై నీదెప్పుడూ కపట ప్రేమే కదా..

మనీ లాండరింగ్ ఆరోపణలపై యస్ బ్యాంక్ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌ను(62) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆదివారం అరెస్ట్ చేసింది. యస్ బ్యాంక్‌లో అక్రమ ఆర్థిక లావాదేవీల విషయంలో మార్చి 11 వరకు ఈడీ కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై విజయసాయి రెడ్డి స్పందిస్తూ.. 'రాణా కపూర్‌ను ఈడీ అరెస్టు చేసింది. యస్ బ్యాంకు అక్రమ లావాదేవీల గుట్లన్నీ చేతికి చిక్కాయి. సమగ్రంగా దర్యాప్తు జరిపితే చంద్రబాబుకు ఎంత ముట్టింది కచ్చితంగా బయటపడుతుంది. తమ దేవుడికి ఒకేసారి ఇన్ని కష్టాలు వచ్చిపడ్డాయేమిటని ఎల్లో మీడియా విలవిల్లాడుతోంది' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై విజయ సాయిరెడ్డి ధ్వజమెత్తారు. కాగా మరో ట్వీట్‌లో.. 'చంద్రబాబు పచ్చ ముఠాకిది ఆఖరు పోరాటం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైనికులు అప్రమత్తంగా ఉండాలి. సీఎం జగన్ గారిపై బురద చల్లడానికి దేనికైనా తెగిస్తారు. ఎల్లో మీడియా గోతికాడి నక్కలాగా ఎదురు చూస్తోంది. తనే డబ్బు, మద్యం పంపిణీ చేయించి మన మీదకు నెట్టడానికి బాబు కుట్రలు పన్నుతాడంటూ' ఫైర్ అయ్యారు.

## రాజ్యసభ అభ్యర్థిని ప్రకటించిన చంద్రబాబు

అమరావతి : వైసీపీ తరపున రాజ్యసభకు వెళ్లే నలుగురు అభ్యర్థులు ఎవరెవరు..? అనే విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చేసింది. అయితే తాజాగా.. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించారు.

సీనియర్ నేత వర్ల రామయ్యను అభ్యర్థిగా పోటీలో పెడుతున్నామని అధికారికంగా బాబు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యేలు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. అసలు వైసీపీ ఎమ్మెల్యేలు తప్పు చేస్తున్నారో.. ఒప్పు చేస్తున్నారో..? తెలుసుకోవాలని.. తప్పని భావిస్తే వర్లకు ఓటెయ్యాలని బాబు సూచించారు. తప్పని తెలిసినా భయపడితే వైసీపీ అభ్యర్థులకు ఓటేస్తారన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేలందరికి విప్ జారీ చేస్తామని.. రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ ఏజెంట్‌కి చూపించి ఓటు వేయాలన్నారు.

ఒకవేళ దీనిని ఉల్లంఘిస్తే అనర్హతకు గురవుతారని చంద్రబాబు తేల్చిచెప్పారు.

### ఎన్నికలు నిర్వహించలేకపోతే వాయిదా వేయండి

ఎవరైనా నామినేషన్ వేయలేకపోతే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే అని, అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ భద్రత కల్పించాలని చంద్రబాబు అన్నారు. ఎన్నికలు నిర్వహించలేకపోతే వాయిదా వేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికలు సక్రమంగా జరగకపోతే ఊరుకోమని, నామినేషన్ వేసేందుకు వెళ్తుంటే దాడులు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అభ్యర్థుల అక్రమాలను వీడియో రికార్డింగ్ చేయాలని చంద్రబాబు అన్నారు. కోట్ల రూపాయలకు వైసీపీ నేతలు టికెట్లు అమ్ముకుంటున్నారని, టీడీపీ నేతలను ప్రలోభాలు పెట్టి వైసీపీలో చేర్చుకుంటున్నారని విమర్శించారు. నాయకులను తయారు చేయడం టీడీపీకి కొత్త కాదన్నారు. జగన్‌కు ఎన్నికల కోడ్ వర్తించదా?, విద్యార్థులకు కిట్లు ఇస్తామని సీఎం జగన్ చెప్పడం కోడ్ ఉల్లంఘన కిందకి రాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## ఎన్నికల పరిశీలకుల్ని మార్చిన రాష్ట్ర ఎన్నికల సంఘం

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుల్లో ఐదుగురిని మార్చేసింది. 13 జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ఎన్నికల పరిశీలకులుగా నియమించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. నలుగురు ఉన్నతాధికారులను రిజర్వ్‌లో ఉంచింది. శ్రీకాకుళం - బి.రామారావు, విజయనగరం - పీఏ శోభా, విశాఖ - ప్రవీణ్ కుమార్, తూర్పుగోదావరి - అరుణ్‌కుమార్, పశ్చిమగోదావరి - హిమాన్షు శుక్లా, కృష్ణా - శ్రీకేష్ బాలాజీరావు, గుంటూరు - కాంతిలాల్ దండే, ప్రకాశం - వివేక్ యాదవ్, నెల్లూరు - పి.బసంత్ కుమార్, చిత్తూరు - సిద్ధార్థజైన్, అనంతపురం - కె.హర్షవర్ధన్, కర్నూలు - టి.బాబూరావునాయుడు, వైఎస్సార్ కడప పి.రంజిత్ బాషా నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్. రమేష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.



సుదీర్ఘకాలంపాటు తెలుగుదేశం పార్టీకి తన సేవలనందించి పార్టీ కష్టనష్టాల్లో అండదండగా నిలిచిన సీనియర్ టీడీపీ నాయకురాలు కంచరాన గాయత్రి వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఈ మేరకు విశాఖలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాసరావు సమక్షంలో వైకాపాలో చేరారు. ఈమెకు విజయసాయిరెడ్డి పార్టీ కండువా వేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం గాయత్రి మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంక్ రాజకీయాల నుంచి అధికారం వైపు తీసుకెళ్లిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. తనకు పార్టీలో గుర్తింపునిచ్చినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమన్వయంతో సజావుగా ఎన్నికలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం: ఎన్నికల నిర్వహణ లో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా, అప్రమత్తంగా సమన్వయంతో ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ వి వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల కు సంబంధించి ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, నిబంధనలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఏమాత్రం ఏమరుపాటు తగదని స్పష్టం చేశారు. చిన్నపాటి పొరపాటు చోటుచేసుకున్నా, క్రమశిక్షణా చర్యకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా, ఖచ్చితంగా ప్రతీఒక్కరూ ఎన్నికలు సంఘం నిర్దేశించిన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతీ అధికారి అవగాహన పెంచుకోవాలని, సందేహాలుంటే ముందుగానే నివ ృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, గుర్తుల కేటాయింపు, ఓట్ల లెక్కింపు, గెలుపు ద ృవీకరణ వరకూ పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. పోలింగ్ సామాగ్రి వివరాలు, వాటిని ఎలా బట్వాడా చేయాలి లో అందించాలి అన్న విషయాలను ముందుగా బేరీజు వేసుకోవాలి అన్నారు. అదేవిధంగా వాటిలో పోలింగ్ కి తీసుకుని వెళ్ళ వలసినది, పోలింగ్ ముగిసిన తర్వాత తీసుకురావాల్సిన వాటి జాబితాను సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ సెంటర్లను ఆర్డీవోలు పరిశీలించి నివేదికలను చేయాలన్నారు. ఏ ఏ మండలాల కు సంబందించి లెక్కింపు ఎక్కడ జరపాలన్న ది పరిశీలించాలన్నారు. సామాగ్రిని సిబ్బందికి ఇవ్వడం తిరిగి తీసుకోవడం భద్రపరచడం ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. దీనికి అనుగుణంగా రూట్ మ్యాప్ లను తయారు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలట్ల ముద్రణ,, పంపిణీ సక్రమంగా నిర్వహించాలన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అట్టాడ బాపూజీ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతీ దశా కీలకమేనని, ఎక్కడా నిర్లిప్తత, నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని హెచ్చరించారు. ముందుగానే పోలింగ్ స్టేషన్లను పరిశీలించి తగు ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తగిన పోలిసు బందోబస్తు, సూక్ష్మ పరిశీలకుల ఏర్పాటు, వీడియో రికార్డింగ్, వెబ్ కాస్టింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. బేలట్ పేపర్లను తీసుకొని వచ్చేటప్పుడు, స్ట్రాంగ్ రూములకు తరలించేటప్పుడు అప్రమత్తంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతీ అంశంలోనూ చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. ఎన్నికల నియమావళి పట్ల అభ్యర్థులకు పూర్తిగా అవగాహన కల్పించడం ద్వారా, చాలావరకూ ఉల్లంఘన జరగకుండా నివారించవచ్చని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు ఎల్ శివ శంకర్, ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఐటీడీఏ పీవో డి కె బాలాజీ, పాడేరు సబ్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జునసాగర్, డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, డి పి ఓ గోవిందరావు, జెడి సోషల్ వెల్ఫేర్ రమణ మూర్తి, డి సి ఓ మిల్టన్, ఆర్ డి ఓ లు సీతారామారావు, లక్ష్మీ శివ జ్యోతి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com